669) దేసాళం/కేదారగౌళ

ప॥ కాదన్నవారికి వారికర్మములే సాక్షి । యేదెస చూచిన మాకు నీతడే సాక్షి ॥

చ॥ వేదాలు సత్యమౌటకు విష్ణుడు మత్స్యరూపమై । ఆదట దెచ్చి నిలిపె నది సాక్షి ।
ఆది గర్మములు సత్యమౌటకు బ్రహ్మయగాన । పోదితో నీతడు యజ్ఞభోక్తౌటే సాక్షి ॥

*******************************************************************************



*******************************************************************************

చ॥ అదె బ్రహ్మము సాకారమౌటకు పురుషసూక్త- । మెదుట విశ్వరూపము యిది సాక్షి ।
మొదలనుండి ప్రపంచమును తథ్యమగుటకు । పొదిగొన్న యాగములే భువిలో సాక్షి ॥

చ॥ బెరసి జీవేశ్వరులభేదము గలుగుటకు । పొరి బ్రహ్మదులహరిపూజలే సాక్షి ।
యిరవై దాస్యాన మోక్షమిచ్చు నీతడనుటకు । వరమిచ్చే శ్రీవేంకటేశ్వరుడే సాక్షి ॥